# భారత ఉపఖండంలో అతిపెద్ద ఎడారి ఏది?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

ఆర్ఆర్‌బీ
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

## భారతదేశం- భూ స్వరూపాలు

### తీరమైదానాలు

దక్కను పీఠభూమికి ఇరువైపులా అరేబియా సముద్రం, బంగాళాఖాతం వెంబడి తీర మైదానాలున్నాయి. అవి:

1. పశ్చిమ తీర మైదానం
2. తూర్పు తీర మైదానం

వీటి వెడల్పులు వివిధ ప్రాంతాల్లో వివిధ రకాలుగా ఉన్నాయి.

### పశ్చిమ తీరమైదానం

ఇది దక్కను పీఠభూమికి పశ్చిమం వైపున అరేబియా సముద్రం మధ్య వ్యాపించి ఉంది. ఈ మైదానం సన్నగా,అసమానంగా అక్కడక్కడ కొండల భూ భాగంతో ఉంది. ఇది గుజరాత్ తీరంలోని రాణా ఆఫ్ కచ్ నుంచి కేరళ తీరం వరకు విస్తరించి ఉంది. ఈ తీరం చాలా తక్కువ వెడల్పు (10 – 25 కి.మీ) కలిగి ఉంది. దీన్ని వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో పిలుస్తున్నారు.

- మహారాష్ట్ర, గోవా– **కొంకణ్ తీరం**
- కర్ణాటక – **కెనరా తీరం**
- కేరళ – **మలబార్ తీరం**

- ఈ తీరమైదానంలో ఎక్కువ సంఖ్యలో నదీ ముఖద్వారాలున్నాయి. వీటిలో నర్మద, తపతి ముఖ్యమైనవి. వీటికి ఉత్తరంగా సబర్మతి, మహి మొదలైన నదుల వల్ల గుజరాత్ మైదానం ఏర్పడింది.
- కర్ణాటక మైదానం ద్వారా శరావతి నది ప్రవహిస్తోంది. ఈ నదిపై దేశంలోనే అతి ఎత్తయిన జలపాతం జోగ్ (జర్సొప్పా) ఉంది. దీని ఎత్తు 275 మీ.
- దీంట్లో మలబారు తీరం ఉప్పు నీటి సరస్సులకు ప్రసిద్ధి. వీటినే 'లాగూన్'లు అని కూడా అంటారు. వీటిలో ముఖ్యమైనవి అష్టముడి, వెంబనాడు సరస్సులు.

### తూర్పుతీర మైదానం

ఈ మైదానం దక్కను పీఠభూమికి తూర్పున, బంగాళాఖాతానికి మధ్య విస్తరించి ఉంది. ఈ మైదానం పశ్చిమ తీరమైదానంలా కాకుండా బల్లపరుపుగా, ఎక్కువ వెడల్పుతో ఉంది. దీని సరాసరి వెడల్పు 120 కి.మీ. ఈ తీరానికి కూడా వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లు ఉన్నాయి.

- పశ్చిమబెంగాల్ – **వంగ తీరం**
- ఒడిశా – **ఉత్కళ్ తీరం**
- ఉత్తర ఆంధ్ర – **సర్కార్ తీరం**
- తమిళనాడు – **కోరమాండల్ తీరం**

**ఈ తీరంలో ఉన్న ముఖ్యమైన సరస్సులు:**

**చిలకా సరస్సు:** ఇది ఉప్పునీటి సరస్సు. ఒడిశా తీరంలో ఉంది.

**కొల్లేరు సరస్సు:** ఇది మంచినీటి సరస్సు. కృష్ణా, గోదావరి డెల్టాల మధ్య ఉంది.

**పులికాట్ సరస్సు:** ఇది ఉప్పునీటి సరస్సు. ఆంధ్రప్రదేశ్‌లో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, తమిళనాడు సరిహద్దులో ఉంది.

- పులికాట్ సరస్సులో శ్రీహరికోట అనే దీవి ఉంది. దీని నుంచి రాకెట్లను ప్రయో గిస్తారు. దీన్ని సతీష్‌ధావన్ రాకెట్ ప్రయోగ కేంద్రంగా పిలుస్తారు. ఈ సరస్సును ఆనుకొని నేలపట్టు పక్షి సంరక్షణా కేంద్రం ఉంది.
- ఈ తీరప్రాంతం నాలుగు ప్రధాన డెల్టాలకు నిలయంగా ఉంది.
  **అవి:** మహానది డెల్టా – ఒడిశా,
  కృష్ణా, గోదావరి డెల్టాలు – ఆంధ్రప్రదేశ్,
  కావేరి డెల్టా – తమిళనాడు.
- ఇది వ్యవసాయ రంగానికి చాలా అనుకూలమైంది.

### ఎడారులు

భారత ఉపఖండంలో అతిపెద్ద ఎడారి థార్. దీన్ని భారతదేశ గొప్ప ఎడారి అంటారు. ఇది ఆరావళి పర్వతాలకు వాయవ్యంగా ఉంది. దీని విస్తీర్ణం సుమారు 2 లక్షల చ.కి.మీ.

- ఈ ఎడారి రాజస్థాన్‌లో అధిక భాగం, హర్యానాలో కొంతభాగం, పాకిస్థాన్‌లో అతికొద్ది భాగం విస్తరించి ఉంది.
- థార్ ఎడారిలో వార్షిక వర్షపాతం అతి తక్కువ. ఇక్కడ వర్షపాతం 10 సెం.మీ. నుంచి 50 సెం.మీ. వరకు ఉండటం వల్ల ఎక్కువగా ముళ్లపొదలతో కూడిన ఉద్భిజ్జాలు ఉన్నాయి.
- థార్ ఎడారి ప్రాంతంలోని జోధ్‌పూర్, బికనీర్, జైసల్మీర్ భారతదేశ జనపదాల్లో ముఖ్యమైనవిగా ప్రసిద్ధి చెందాయి.

## భారతదేశ ఉనికి - నైసర్గిక స్థితి

### మాదిరి ప్రశ్నలు

1. భారతదేశం మధ్యగా కర్కటక రేఖ ($23\frac{1}{2}^\circ$ ఉత్తర అక్షాంశం) ఎన్ని రాష్ట్రాల ద్వారా పోతోంది?
   1) 9   2) 3   3) 8   4) 10
2. కింది వాటిలో మయన్మార్‌తో భారత దేశంలోని ఏ రాష్ట్రం భూ సరిహద్దును పంచుకోవడం లేదు?
   1) అరుణాచల్ ప్రదేశ్   2) నాగాలాండ్
   3) మణిపూర్   4) త్రిపుర
3. ప్రపంచంలోనే అతి ఎత్తయిన శిఖరం మౌంట్ ఎవరెస్ట్ (8,848 మీ.). ఇది ఏ పర్వత శ్రేణుల్లో ఉంది?
   1) హిమాచల్ హిమాలయాలు
   2) హిమాద్రి హిమాలయాలు
   3) శివాలిక్ కొండలు
   4) ఆరావళి పర్వత శ్రేణులు
4. ప్రపంచంలో అతి పొడవైన హిమనీనదం సియాచిన్. ఇది ఏ పర్వత శ్రేణిలో ఉంది?
   1) లడక్   2) కైలాస్
   3) కారకోరం   4) కున్‌లున్
5. భారతదేశంలో ధాల్ సరస్సు ఎక్కడ ఉంది?
   1) ఆరావళి పర్వతాలు
   2) వింధ్య–సాత్పురా పర్వతాలు
   3) నీలగిరి కొండలు
   4) హిమాలయ పర్వతాలు
6. వేసవి విశ్రాంతి స్థావరాలైన సిమ్లా, ముస్సోరి, నైనిటాల్ ఏ పర్వత శ్రేణుల్లో ఉన్నాయి?
   1) శివాలిక్ కొండలు
   2) హిమాచల్ హిమాలయాలు
   3) హిమాద్రి హిమాలయాలు
   4) పర్వత పాద హిమాలయాలు
7. ఇసుక, గ్రావెల్, కంగ్లామరేట్ లాంటి తృతీయ మహాయుగానికి చెందిన అవక్షేప శిలలతో ఏర్పడిన పర్వత శ్రేణులు ఏవి?
   1) శివాలిక్ కొండలు
   2) హిమాచల హిమాలయాలు
   3) హిమాద్రి హిమాలయాలు
   4) ఆరావళి పర్వతాలు
8. తీస్తా, బ్రహ్మపుత్ర నదుల మధ్య విస్తరించి ఉన్న హిమాలయాలు ఏవి?
   1) నేపాల్ హిమాలయాలు
   2) అస్సాం హిమాలయాలు
   3) కుమాన్ హిమాలయాలు
   4) పంజాబ్ హిమాలయాలు
9. పంజాబ్ హిమాలయాలు ఏ నదుల మధ్య విస్తరించి ఉన్నాయి?
   1) సట్లేజ్ – కాళి నదుల మధ్య
   2) కాళి – తీస్తా నదుల మధ్య
   3) తీస్తా – బ్రహ్మపుత్ర నదుల మధ్య
   4) సింధూ – సట్లెజ్ నదుల మధ్య
10. నందాదేవి శిఖరం ఏ హిమాలయ శ్రేణుల్లో ఉంది?
    1) పంజాబ్ హిమాలయాలు
    2) కుమాన్ హిమాలయాలు
    3) నేపాల్ హిమాలయాలు
    4) అస్సాం హిమాలయాలు
11. ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాల్లోని శుష్క ప్రదేశాల్లో ఉన్న చవుడు, లవణీయ, స్ఫటిక భూ భాగాలను ఏమని పిలుస్తారు?
    1) భంగర్   2) టెరాయి
    3) కల్లార్   4) ఖాదర్
12. శివాలిక్ కొండల పాదాల వెంట విసనకర్ర ఆకారంలో విస్తరించిన గులకరాళ్లతో కూడిన సచ్ఛిద్ర మండలాన్ని ఏమంటారు?
    1) టెరాయి   2) భంగర్
    3) ఖాదర్   4) బాబర్
13. ఇటీవల ఏర్పడిన ఒండలి మైదానాన్ని ఏమంటారు?
    1) ఖాదర్   2) కల్లార్
    3) భంగర్   4) టెరాయి
14. మనదేశంలో $82\frac{1}{2}^\circ$ తూర్పు రేఖాంశం కింది వాటిలో ఏ పట్టణం ద్వారా పోతుంది?
    1) మచిలీపట్నం   2) కాకినాడ
    3) చిత్తూరు   4) విశాఖపట్నం
15. సూర్యకిరణాలు ఒక రేఖాంశం నుంచి మరో రేఖాంశం చేరడానికి సుమారు ఎంత సమయం పడుతుంది?
    1) 8 నిమిషాలు   2) 4 గంటలు
    3) 4 నిమిషాలు   4) 6 నిమిషాలు
16. భారతదేశంలో సముద్రతీరం ఉన్న రాష్ట్రాలు ఎన్ని?
    1) 3   2) 9
    3) 8   4) 7
17. మాల్వా పీఠభూమికి వాయవ్యంగా ఉన్న పర్వతాలు ఏవి?
    1) ఆరావళి పర్వతాలు
    2) వింధ్య పర్వతాలు
    3) సాత్పురా పర్వతాలు
    4) నీలగిరి కొండలు
18. సాత్పురా పర్వతాల తూర్పు భాగాన్ని ఏమని పిలుస్తారు?
    1) గర్విల్‌గర్ కొండలు
    2) మహాదేవ్ కొండలు
    3) రాజ్‌పిప్ల కొండలు
    4) మైకాల్ పీఠభూమి
19. అజంతా కొండలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
    1) మధ్యప్రదేశ్   2) మహారాష్ట్ర
    3) కర్ణాటక   4) ఛత్తీస్‌గఢ్
20. తాల్‌ఘాట్, పాల్‌ఘాట్ కనుమలు ఏ పర్వతాల్లో ఉన్నాయి?
    1) పశ్చిమ కనుమలు
    2) తూర్పు కనుమలు
    3) ఆరావళి పర్వతాలు
    4) హిమాలయ పర్వతాలు
21. ప్రపంచ మొత్తం భూభాగంలో భారతదేశ విస్తీర్ణశాతం ఎంత?
    1) 16.7   2) 5.4
    3) 2.4   4) 4.7
22. భారతదేశానికి ఉత్తర సరిహద్దు ఏది?
    1) గాడ్విన్ ఆస్టిన్ శిఖర ప్రాంతం
    2) కిలిక్‌ధావన్ కనుమ
    3) పూర్వాంచల్ పర్వతాలు
    4) సహ్యాద్రి పర్వతాలు
23. భారతదేశంలో అతి పురాతమైన పర్వతాలు ఏవి?
    1) ఆరావళి
    2) నీలగిరి
    3) హిమాలయ పర్వతాలు
    4) మైకాల్ పర్వతాలు
24. లూనీ నది హరివాణం ఏ మైదానాల్లో విస్తరించి ఉంది?
    1) పంజాబ్–హర్యానా మైదానాలు
    2) అసోంలోని బ్రహ్మపుత్ర లోయ
    3) రాజస్థాన్ మైదానాలు
    4) గంగా మైదానాలు
25. శివాలిక్ కొండలను అరుణాచల్ ప్రదేశ్‌లో ఏమని పిలుస్తారు?
    1) అరుణీ కొండలు   2) గారో కొండలు
    3) మిస్మి కొండలు
    4) మైకాల్ కొండలు
26. మహదేవ్ కొండలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
    1) ఛత్తీస్‌గఢ్   2) కేరళ
    3) మధ్యప్రదేశ్
    4) మహారాష్ట్ర

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 4 | 3) 2 | 4) 3 | 5) 4 |
| 6) 2 | 7) 1 | 8) 2 | 9) 4 | 10) 2 |
| 11) 3 | 12) 4 | 13) 1 | 14) 2 | 15) 3 |
| 16) 2 | 17) 1 | 18) 4 | 19) 2 | 20) 1 |
| 21) 3 | 22) 2 | 23) 1 | 24) 3 | 25) 3 |
| 26) 3 | | | | |

## గతంలో అడిగిన ప్రశ్నలు

1. వాయు, సముద్ర ప్రయాణ దూరాలను నాటికల్ మైళ్లలో కొలుస్తారు. ఒక నాటికల్ మైల్ ఎన్ని కిలోమీటర్లకు సమానం?
   1) 1.582   2) 1.258
   3) 1.852   4) 1.528
2. ఉత్తరాంచల్, ఉత్తరప్రదేశ్, బిహార్, పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాలు ఏ దేశంతో ఉమ్మడి సరిహద్దును కలిగి ఉన్నాయి?
   1) భూటాన్   2) నేపాల్
   3) చైనా   4) మయన్మార్
3. కింది వాటిలో మూడు వైపులా అంతర్జాతీయ సరిహద్దు ఉన్న రాష్ట్రాలేవి?
   1) జమ్మూ–కశ్మీర్, పంజాబ్, హరియాణ
   2) జమ్మూ–కశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం
   3) పంజాబ్, రాజస్థాన్, హరియాణ
   4) హరియాణ, పశ్చిమబెంగాల్, గుజరాత్
4. భారతదేశం, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపం ఏది?
   1) ఎలిఫెంటా   2) నికోబార్
   3) రామేశ్వరం   4) సల్సెట్టి
5. కింది వాటిలో అతి ఎక్కువ వైశాల్యం ఉన్న రాష్ట్రం ఏది?
   1) మధ్యప్రదేశ్   2) ఉత్తరప్రదేశ్
   3) మహారాష్ట్ర   4) రాజస్థాన్
6. నాగాలాండ్ రాష్ట్ర రాజధాని ఏది?
   1) ఇంఫాల్   2) కోహిమా
   3) షిల్లాంగ్   4) ఐజ్వాల్
7. గల్ఫ్ ఆఫ్ మన్నార్, పాక్ జలసంధి వేటిని వేరు చేస్తున్నాయి?
   1) శ్రీలంక నుంచి ఇండియాను
   2) పాకిస్థాన్ నుంచి గుజరాత్‌ను
   3) చైనా నుంచి జమ్మూ–కశ్మీర్‌ను
   4) పైవేవీకావు
8. శ్రీహరికోట ఏ జిల్లాలో ఉంది?
   1) పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
   2) చిత్తూరు   3) కర్నూలు
   4) ప్రకాశం
9. పాక్ జలసంధి ఏ దేశాల మధ్య ఉంది?
   1) శ్రీలంక – భారత్
   2) శ్రీలంక–మాల్దీవులు
   3) భారత్ – మాల్దీవులు
   4) భారత్ – మారిషస్
10. ఏ నది దక్కన్ పీఠభూమిని ఉత్తర భారత దేశం నుంచి విభజిస్తోంది?
    1) చంబల్   2) కృష్ణా
    3) గోదావరి   4) నర్మద

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 2 | 3) 2 | 4) 3 | 5) 4 |
| 6) 2 | 7) 1 | 8) 1 | 9) 1 | 10) 4 |

